

ఓటేసిన జూబ్లీహిల్స్

## బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ శాసనసభ ఎన్నికల్లో శాలివాహన నగర్‌లో కుటుంబసమేతంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. *– బంజారాహిల్స్, నవంబర్ 30*




బంజారాహిల్స్‌లో పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ స్టాండ్ వద్ద ఓటర్లు



హిమాయత్‌నగర్‌లో క్యూలైన్లలో నిలబడిన ఓటర్లు



సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్‌లోని ఆప్కో పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న యువ ఓటర్లు **– ఖైరతాబాద్**



సోమాజిగూడలో కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్న



ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



ఫిలింనగర్‌లో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు



గీతాంజలి స్కూల్ వద్ద క్యూలో ఉన్న ఓటర్లు

- **బస్తీల్లో మొదట మందకొడిగా సాగిన పోలింగ్**
- **ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు**

బంజారాహిల్స్/ఖైరతాబాద్/హిమాయత్‌నగర్, నవంబర్ 30 : ఖైరతాబాద్ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని 258 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ మందకొడిగా సాగింది. కాలనీల్లో ఎప్పటిలాగానే తక్కువ శాతం ఓటింగ్ నమోదైంది. బస్తీల్లో భారీగా పోలింగ్ నమోదయింది. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ బస్తీల్లో పెద్దఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్‌లో పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రారంభంలో నెమ్మదిగా ఉన్న పోలింగ్ మధ్యాహ్నం దాటిన తర్వాత ఊపందుకుంది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 5గంటలు దాటిన తర్వాత కూడా క్యూలైన్‌లో ఓటర్లు వేచి ఉండడంతో వారందరికీ ఓటు వేసేందుకు అనుమతించారు. బంజారాహిల్స్ రోడ్ నం.14లోని ఓల్డ్ వెంకటేశ్వరకాలనీ కమ్యూనిటీ హాల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ కుటుంబ సమేతంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ కేశవరావు కుటుంబసభ్యులతో వచ్చి ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గం సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే కాలనీలో ఓటు వేశారు. ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డి ఖైరతాబాద్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి చింతల రాంచంద్రారెడ్డి బంజారాహిల్స్ రోడ్ నం.3లోని షేక్‌పేట మండల కార్యాలయంలో కుటుంబసభ్యులతో వచ్చి ఓటేశారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఓటేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమాజిగూడలో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె. ప్రసన్న రామ్మూర్తి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకోగా, సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీతశ్రీనివాస్ యాదవ్ ఓటు వేశారు.

### ఈవీఎం మొరాయింపు.. ఇబ్బందులు పడ్డ ఓటర్లు

హిమాయత్‌నగర్ డివిజన్‌లోని కొన్ని కేంద్రాల్లో ఈవీఎంల మొరాయింపు వల్ల కొంత ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు డివిజన్‌లో 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకున్నప్పటికీ ఈవీఎంలు మొహరించడంతో హిమాయత్‌నగర్‌లోని ప్రభుత్వ హైస్కూల్, సెయింట్ జోసెఫ్‌స్కూల్, సెయింట్ అంథోని స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియకు అంతరాయం ఏర్పడటంతో క్యూలైన్లలో ఓటర్లు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు ఈవీఎంలను సరిచేయడంతో ఓటింగ్ మొదలైంది. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువత ఓటు వేసేందుకు ఆసక్తి చూపారు. హిమాయత్‌నగర్ గురునానక్ స్కూల్‌లో కార్పొరేటర్ జి.మహాలక్ష్మిగౌడ్, బీఆర్ఎస్ నేత జి.రామన్‌గౌడ్, హిమాయత్‌నగర్ సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, మాజీ కార్పొరేటర్ హేమలతబాబు యాదవ్ దంపతులు తదితరులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. నారాయణగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



ఫిలింనగర్‌లోని గౌతమ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఓటేసేందుకు క్యూలో ఉన్న జనం



ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ మహాలక్ష్మిరామన్‌గౌడ్ కుటుంబసభ్యులు



హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో వీల్‌చైర్‌పై వచ్చి ఓటు వేసిన ఓ వృద్ధురాలు




బంజారాహిల్స్ రోడ్ నం.14లోని డీఏవీ స్కూల్‌లో మోడల్ పోలింగ్ స్టేషన్